

కాటారం : పార్టీలోకి ఆహ్వానిస్తున్న జక్కు రాకేశ్



మహదేవపూర్ : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



మహాముత్తారం : రెడ్డిపల్లిలో..

# పండుగలా బీఆర్ఎస్ విస్తృత ప్రచారం

- మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తున్న గులాబీ శ్రేణులు
- కారు గుర్తుకు ఓటేసి పుట్ట మధును గెలిపించాలని వినతి

మహదేవపూర్, నవంబర్ 26 : మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం జోరుగా కొనసాగుతుంది. ఆదివారం బీఆర్ఎస్ మ్యానిఫెస్టో, చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కాంగ్రెస్ మోసపూరిత గ్యారెంటీలను నమ్మవద్దన్నారు. బీఆర్ఎస్‌తో అన్ని వర్గాలకు మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎల్ శ్రీనివాస్‌రావు, ఏఎంసీ చైర్ పర్సన్ మమతా మనోహర్, సర్పంచ్ శ్రీపతిబాపు, నాయకులు రవీందర్‌రెడ్డి, ఏ ప్రకాశ్, పీ వెంటకస్వామి, ఏ ప్రభాకర్, శ్రీహరి, టీ రమేశ్, చిటికేసి శ్రీనివాస్, గీత, సర్పంచ్‌లు లక్ష్మారెడ్డి, కిష్టయ్య, మల్లక్క, కే బాపురావు, మండల అధ్యక్షురాలు ఓ స్వప్న, కే దేవేందర్, ఏ అరుణ, సునీత, ఎల్ రామయ్య, తారా చందు, మైనార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### బొట్టు పెట్టి ఓట్లు అభ్యర్థన

మహాముత్తారం : మండల వ్యాప్తంగా ఇంటింటి ప్రచారం ముమ్మరంగా కొనసాగుతున్నది. ఆదివారం రెడ్డిపల్లి గ్రామంలో బీఆర్ఎస్ మహిళా కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి బొట్టు పెడుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మహిళా మండల అధ్యక్షురాలు లింగమల్ల రమాదేవి, సర్పంచ్ అజ్మీరా విమల, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

### కాటారంలో ..

కాటారం : మండల కేంద్రంతో పాటు నస్తూర్‌పల్లి, దంతాలపల్లి, బొప్పారం, గారెపల్లి, చిదినెపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఆదివారం ఇంటింటా ప్రచారం చేశారు. పార్టీ రాష్ట్రనేత జక్కు రాకేశ్, మండల అధ్యక్షుడు తోట జనార్దన్ ఆధ్వర్యంలో గడపగడపకూ వెళ్లి సీఎం కేసీఆర్ మ్యానిఫెస్టో గురించి అవగాహన కల్పించారు. కారు గుర్తుకు ఓటెయ్యాలని కోరారు. కాటారానికి చెందిన పలువురు బీఆర్ఎస్‌లో చేరగా వారికి రాకేశ్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో యూత్ మండలాధ్యక్షుడు రామిళ్ల కిరణ్, ప్రధాన కార్యదర్శి జోడు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు కే వెంకటస్వామి, ఎస్ శ్రీనివాస్‌రెడ్డి, రత్న సౌజన్య, మండల ఉపాధ్యక్షుడు రాంచందర్, పీ సడువలి, చిట్యాల సమ్మయ్య, తైనేని సతీశ్, కే రాజబాబు, నాయకులు దుర్గం తిరుపతి, బొడ్డు రాజబాపు, శ్రీలక్ష్మి చౌదరి, శకుంతల పాల్గొన్నారు.

### కాళేశ్వరంలో..

కాళేశ్వరం : పుట్ట మధూకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ నాయకుడు వీ మోహన్‌రెడ్డి కోరారు. శనివారం రాత్రి కాళేశ్వరంలో పలు వాడల్లో ప్రచారం చేశారు. బీఆర్ఎస్ పార్టీ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ కారు గుర్తుకే ఓటెయ్యాలని ప్రజలను కోరారు. కన్నెపల్లిలో పోటు శ్రావణ్‌రెడ్డి, అన్నారంలో మల్లారెడ్డి, మద్దులపల్లిలో తిరుపతి, పలుగులలో బర్ల కుమార్ అధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు.

## హక్కులపై అవగాహన పెంచుకోవాలి

### సివిల్ జడ్జి రామచంద్రారావు

భూపాలపల్లి రూరల్, నవంబర్ 26 : హక్కులు, విధులపై అవగాహన పెంచుకోవాలని జిల్లా ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్ రామచంద్రారావు అన్నారు. స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం అనే విలువల మీద భారత రాజ్యాంగం ఏర్పాటైందన్నారు. భారత రాజ్యాంగ, జాతీయ చట్ట దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం భూపాలపల్లిలోని గిరిజన గురుకులం విద్యార్థులకు న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం ఆత్మలా భారత ప్రభుత్వాన్ని నడిపిస్తుందన్నారు. శ్రద్ధగా చదువుకోవడం ద్వారానే ఉన్నత స్థాయికి ఎదుగుతారని, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏదులాపురం శ్రీనివాస్, పోక్సో కోర్టు పీపీ విష్ణువర్ధన్‌రావు, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ రేగుల రాకేశ్, న్యాయవాది వెంకట్ గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న రామచంద్రారావు

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

మంగపేట, నవంబర్ 26 : ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రైతు సేవా సహకార సంఘం సీఈవో జగన్నాథరావు సూచించారు. మండలంలోని అకినేపల్లిమల్లారం, కొత్తపేట, బుచ్చంపేట, నర్సింహసాగర్ గ్రామాల్లో ఆదివారం పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ధాన్యాన్ని రైతులు దళారులకు విక్రయించకుండా ప్రభుత్వ కేంద్రాల్లో గిట్టుబాటు ధర పొందాలన్నారు. ఏగ్రేడ్ ధాన్యానికి రూ.2,203, సాధారణ రకానికి రూ.2,183 ధర కల్పించినట్లు తెలిపారు. సెంటర్ ఇన్‌చార్జిలు ధర్మరాజు, నర్సింహారావు, గణేశ్, విక్రమ్ సహకార సిబ్బంది పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సీఈవో జగన్నాథరావు, రైతులు

# ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

### సీఐ రామ్ నర్సింహారెడ్డి • గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్

భూపాలపల్లి రూరల్, నవంబర్ 26 : అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీస్ సిబ్బంది విధులు నిర్వర్తించాలని డీఎస్పీ రాములు అన్నారు. జిల్లా పోలీస్ సిబ్బందికి సహాయంగా కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు ఆదివారం జిల్లాకు చేరుకున్నాయి. ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశాల మేరకు డీఎస్పీ రాములు ఎన్నికల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఎన్నికలు శాంతియుతంగా జరిగేలా చూడాలని, విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎటువంటి శాంతి భద్రతల సమస్యలు లేకుండా ఏర్పాట్లు చేశామని, పాత నేరస్తులను బైండోవర్ చేస్తున్నామని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటు ఒక ఆయుధమని, ఓటర్లు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని కోరారు. అనంతరం భూపాలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కాసీంపల్లి, గడ్డిగానిపల్లి, జంగేడు గ్రామాల్లో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ రామ్ నర్సింహారెడ్డి, ఎస్సైలు శ్రావణ్‌కుమార్, సంధ్యారాణి, సివిల్ పోలీసులు పాల్గొన్నారు.

### ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

మహదేవపూర్ : ప్రజలు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై రాజ్ కమార్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని బెగ్లూర్ గ్రామంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. కార్యక్రమంలో సీఆర్పీఎఫ్ కమాండెంట్, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.



భూపాలపల్లి రూరల్ : పోలీసులకు సూచనలిస్తున్న డీఎస్పీ రాములు

### దామెరకుంటలో..

కాటారం : మండలంలోని పలు గ్రామాల్లో డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో సివిల్ పోలీసులు, సీఆర్పీఎఫ్ బలగాలు ఆదివారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించాయి. కాటారం ఎస్సైలు అభినవ్, ప్రసాద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### చిట్యాలలో..

చిట్యాల : మండలంలోని జూకల్, చల్లగరిగ, ముచినిపర్తి, గుంటూర్‌పల్లి, తిరుమలాపూర్ గ్రామాల్లో సీఐ వేణు చందర్, ఎస్సై జంగిలి రమేశ్ ఆధ్వర్యంలో సీఆర్పీఎఫ్, సివిల్ పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.



గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న పుట్ట మధూకర్

## బీఆర్ఎస్‌లో కాంగ్రెస్ నాయకుల చేరిక

### పార్టీలోకి ఆహ్వానించిన పుట్ట మధూకర్

మహదేవపూర్, నవంబర్ 26 : మండలంలోని అంబట్‌పల్లిలో బీఆర్ఎస్ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ సమక్షంలో మండల అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో అంబట్‌పల్లికి చెందిన 20 మంది కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి పుట్ట మధూకర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే మండల కేంద్రంలో సర్పంచ్ శ్రీపతిబాపు ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, 10 మంది యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. పుట్ట మధూకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటాన్నారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో పెంటి సాయి, వేములవాడ దేవేందర్, నారం వెంకటయ్య, మానేటి శ్రీకాంత్, దేవరశెట్టి రమేశ్, సుంకరి మారయ్య, కుసుమ నరేశ్, కుసుమ మల్లయ్య, ఈగ మొండి, కరీం, సిద్ధిక్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో సత్యనారాయణ, మాధవ్‌రావు, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు సాజిద్ ఆలీ, ఉప సర్పంచ్ సల్మాన్‌ఖాన్, యూత్ మండల అధ్యక్షుడు అలీంఖాన్, సలీం, ఇక్తియాజ్, ముఫాసిర్, గయాజ్, మున్నా, హఫీజ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పుట్ట మధు గెలుపు కోసం దర్గాలో ప్రార్థనలు

కాటారం, నవంబర్ 26 : ఎన్నికల్లో బీఆర్ఎస్ మంథని అభ్యర్థి పుట్ట మధు భారీ మెజార్టీతో గెలవాలని మైనార్టీ యువకులు ఆదివారం దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ మేరకు మహారాష్ట్ర సిరోంచలోని రహ్మాతుల్లా ఆలీ దర్గాలో పుట్ట మధు గెలుపు కోరుతూ ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో జమీర్‌ఖాన్, ముబిన్, సుల్తాన్, చాంద్, సమీర్, షేక్ తౌసిఫ్ పాల్గొన్నారు.

## బుగులోని జాతర ప్రారంభం

రేగొండ, నవంబర్ 26 : వేంకటేశ్వరస్వామి భక్తుల దర్శనం కోసం ఆదివారం కొండపై కొలువుదీరాడు. మండలంలోని తిరుమలగిరి శివారులోని పాండవుల గుట్టపై కార్తీక మాసం పౌర్ణమి రోజు మొదలై ఐదు రోజుల పాటు జాతర ఉత్సవాలు జరుగుతాయి. వంశీయ అర్చకులైన కూర్మచలం వెంకటేశ్వర్ల ఇంట్లో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి స్వామి వారిని రథంపై ఊరేగిస్తూ కొండపైకి తీసుకెళ్లారు. సాయంత్రం కనులవిందుగా స్వామి వారి కల్యాణం నిర్వహించారు. అనంతరం స్వామి వారి ఉత్సవ విగ్రహాలను పునప్రతిష్ఠించారు. స్వామి వారికి అభిషేకం చేయడంతో జాతర ప్రారంభమైంది. భక్తుల కోసం అన్ని ఏర్పాటు చేసినట్లు ఈవో బిళ్ల శ్రీనివాస్, సర్పంచ్ కట్లు రాణీ మధుసూదన్‌రెడ్డి, ఆలయ మాజీ చైర్మన్ కడారి జనార్దన్ సిబ్బంది కే రవీందర్, సుధాకర్ తెలిపారు.

## రామప్పలో సండే సందడి

వెంకటాపూర్, నవంబర్ 26 : మండలంలోని రామప్ప దేవాలయం ఆదివారం పర్యాటకులు, విద్యార్థులు, భక్తులతో సందడిగా మారింది. వివిధ రాష్ట్రాల నుంచి వేల సంఖ్యలో పర్యాటకులు సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో ఫొటో, సెల్ఫీలు దిగారు. అనంతరం రామప్ప సరస్సులో బోటింగ్ చేసి ఆనందంగా గడిపారు.

### విదేశీయుల సందర్శన

బ్యూటీఫుల్ టెంపుల్ రామప్ప అని అమెరికా దేశస్తులు అన్నారు. ఆదివారం రామప్పను అమెరికా దేశస్తులు జెస్సీ, నికోలస్ వారి స్నేహితులతో కలిసి సందర్శించారు. తాము చూసిన టెంపుల్స్‌లో రామప్ప ప్రత్యేకంగా ఉందన్నారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించారు.

## మావోయిస్టులపై డ్రోన్ కెమెరాలతో నిఘా

వెంకటాపురం(నూగూరు) నవంబర్ 26 : ఛత్తీస్‌గఢ్ నుండి మవోయిస్ట్ యాక్షన్ టీం జిల్లాలోని సరిహద్దు మండలల్లోకి ప్రవేశించిందన్న సమచారంతో వెంకటాపురం పోలీసులు అప్రమత్తం అయ్యారు. మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతమైన ఆలుబాక గ్రామ సరిహద్దుల్లో మావోయిస్ట్ కదలికలను గుర్తించేందుకు ఆదివారం సీఐ బండారు కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు డ్రోన్ కెమారల సహయంతో నిఘా పెంచారు. మావోయిస్ట్‌ల కదలికలను రాత్రి, పగలు తేడా లేకుండ డ్రోన్‌ల సహయంతో గుర్తించేందుకు పోలీసులు నిరంతరం దృష్టి సారించినట్లు సీఐ పేర్కొన్నారు.



డ్రోన్ కెమెరాను పరిశీలిస్తున్న సీఐ కుమార్ ←